స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు, వ్యర్థాలు తొలగింపు

విశాలాంధ్ర-ఆనందపురం : మండలంలో గొట్టిపల్లి పంచాయతీ, వెంకటాపురం స్మశానం వాటిక చుట్టూ పేరుకుపోయిన పిచ్చి మొక్కలను, వ్యర్థాలను సోమవారం గ్రామ యువత కూటమి నాయకులు తొలగించారు. వెంకటాపురం స్మశానం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో దహన సంస్కరణాలకు ఇబ్బందిగా ఉండడంతో గ్రామ యువత కలగజేసుకొని స్వచ్ఛందంగా సేవా కార్యక్రమం చేపట్టారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సుంకర శివ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పిచ్చి మొక్కల తొలగించి జెసిబి తో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకరి శివ,దొంతల శ్రీరామ్, కొలగాని రమణ, జనసేన మండల ఉపాధ్యక్షులు తాడివాడ శివ కృష్ణ,ఇల్లపు మహేష్, తాడివాడ రామకృష్ణ,మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ ఎన్నిక నేటికి వాయిదా

- 64వ వార్డు జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరాజు ఎంపికపై టిడిపిలో వర్గం అసంతృప్తి
- మేయర్ ఎన్నిక సమావేశానికి టిడిపి కార్పొరేటర్లు డుమ్మా...
- కోరం లేక వాయిదా వేసిన ఎన్నికల అధికారి జేసీ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : కూటమిలో డిప్యూటీ మేయర్ ఎన్నిక చిచ్చు రేపింది. మేయర్ ఎన్నికల్లో కూటమి పార్టీలన్నీ ఏకమైనప్పటికీ, డిప్యూటీ మేయర్ 1 ఎన్నికలో జనసేన, టిడిపి మధ్య తీవ్ర అగాధం ఏర్పడింది. సోమవారం ఉదయం 11 గంటలకు డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశం ను ఎన్నికల అధికారి, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ నిర్వహించారు. అంతకు గంట ముందే ఓ హెూటల్లో జనసేన 64 వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరాజును డిప్యూటీ మేయర్‌గా ఎంపిక చేస్తున్నట్లు ఎమ్మెల్యేలు సీల్డ్ కవర్లో ఉన్న పేరు ను ప్రకటించారు. అప్పటికే టిడిపిలో ఓవర్గం గ్రాండ్ బై హెూటల్లో సమావేశం కావడంతో, జనసేనకు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక, ఈప్రత్యేక సమావేశానికి హాజరుకాకపోవడంతో సమావేశానికి కావలసిన కోరం సభ్యుల సంఖ్య సరిపోకపోవడంతో ప్రోసిడింగ్ అధికారి, జేసి ఈసమావేశాన్ని మంగళవారంకు వాయిదా వేశారు. జీవీఎంసీలో మొత్తం సభ్యుల సంఖ్య 11 1 ఉండగా, అందులో సగమైన 56 మంది సభ్యులు హాజరైతేనే సమావేశం నిర్వహించాల్సి ఉంది. 54 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. ఫలితాలు లెక్కింపు జరిగినప్పటికీ సభ్యుల హాజరు సంఖ్య సరిపోకపోవడంతో సమావేశం వాయిదా పడాల్సి వచ్చింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎక్స్ అఫీషియ సభ్యులుగా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ హాజరు కాలేదు. ఈ సమావేశానికి మేయర్ పీలా శ్రీనివాస్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, పట్టభద్రులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావులు, సిపిఐ సిపిఎం ఫ్లోర్ లీడర్స్ ఏజే స్టాలిన్, బి.గంగారావులు హాజరయ్యారు. జనసేనలో డిప్యూటీ మేయర్ పదవి ఆశించిన భంగపడ్డ 32 వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు సైతం ఈ సమావేశం వాయిదా అయ్యాక అసంతృప్తితో హాజరయ్యారు. వైసిపి కార్పొరేటర్లు ఈ సమావేశాన్ని పూర్తిగా బహిష్కరించగా, టిడిపి కార్పొరేటర్లు అనేకమంది ఈ సమావేశానికి హాజరుకాలేదు. కార్పొరేటర్ల రాకపోవడంతో ఎమ్మెల్యేలు అంతా ఒక్కసారి ఆందోళనకు గురయ్యారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక ఇది పార్టీల మధ్య చిచ్చు రేపుందని పెద్ద ఎత్తున చర్చనీయ అంశంగా మారింది. డిప్యూటీ మేయర్ పదవి యాదవ సామాజిక వర్గానికి ఇవ్వాలన్న బలమైన డిమాండ్ నేపథ్యంలోనే ఆ వర్గం కార్పొరేటర్ అంతా సమావేశానికి హాజరు కాలేదని తెలుస్తుంది. డిప్యుటీ మేయర్ ఎన్నికకి జనసేన అభ్యర్థి కి మద్దతుగా కోరం కి తగ్గ టీడీపీ కార్పరేటర్లు హాజరుకాకపోవడంపై మంత్రి లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయానికి టీడీపీ కార్పొరేటర్లు విలువ ఇవ్వలేదనీ , కూటమి పొత్తును టిడిపి కార్పొరేటర్లు పాటించలేదని జేనసేన నేతలు మండిపడ్డారు. మేయర్ ఎన్నికల్లో టీడీపీకి జనసేన తరఫున మద్దతు ప్రకటించి మేయర్ అవిశ్వాస పరీక్షలో టిడిపి గెలుపొందేందుకు జనసేన చేసిన కృషిని డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో టిడిపి కార్పొరేటర్లు పాటించలేదని జనసేన నేతలు మండిపడ్డారు.

పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలి : సీపీఐ డిమాండ్

కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-విశాఖ : పేదలకు పట్టణాలలో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం సీపీఐ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు, జిల్లా కార్యదర్శి షేక్ రెహమాన్ మాట్లాడుతూ సొంత ఇంటి కలను నిజం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ చేసామని, 15 లక్షల ఇళ్లు నిర్మించి ఊళ్లే తయారుచేశామని గతంలో జగన్ ప్రభుత్వం ఊదరగొట్టిందన్నారు. గ్రామాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాల్లో సెంటు చొప్పున స్థలాలు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తే, సెంటు స్థలంలో పక్కా ఇంటి నిర్మాణం సాధ్యం కాదని సీపీఐ అప్పటి నుంచీ పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల కేటాయించి.. పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఉద్యమించిందని తెలిపారు. చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి, రూ.4 లక్షలతో ఇళ్ల నిర్మాణాలు చేపడతానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పేదలకు సొంత ఇంటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దశల్లో లబ్ధిదారులు నుంచి అర్జీలు సేకరించి ఇప్పటికే తహశీల్దార్ ఆఫీసుల్లో ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మూడు నెలల క్రిందట పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల భూమిని కేటాయించడం కోసం జీవోను విడుదల చేసిందని తెలిపారు. ఆ జీవో మేరకు ఇంటి స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలు అరకొరగా అందుతున్నాయని విమర్శించారు. ప్రధానంగా మహిళలు, విద్యార్థులు, రైతాంగానికి సంబంధించిన పథకాలేవీ అమలుకు నోచుకోలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలుచేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎండి. బేగం, ఎ. దేముడమ్మ, కె.లక్ష్మణరావు, సీహెచ్.కాసుబాబు, కె సందీప్ తదితరులతో పాటు ఇంటి కోసం వ్యక్తిగత దరఖాస్తులు చేసుకున్న పేద ప్రజలు పాల్గొన్నారు.

సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద... సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం జరిగింది. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాత్రపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంత వరకూ పెట్టి నేడు సంవత్సరకాలం పూర్తి ప్రస్తావించకపోవడం దుర్మార్గమన్నారు. టిడ్కో గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని తహశీల్దార్ రమేష్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెయ్యల నాగభూషణరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడాల గోవింద్, సిపిఐ సీనియర్ నాయకులు ఆదారు ఆదినారాయణ, ఎన్ మధురెడ్డి, చంటి, హరి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మహారాణిపేట ఎమ్మార్వో కార్యాలయం ముందు... అర్హులైన పట్టణ ప్రజలతో నిరసన చేపట్టింది. అనంతరం మహారాణి పేట తహశీల్దార్ లచ్చ పాత్రుడుకి సిపిఐ నేతలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.మన్మధరావు, సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలం అర్హులైన పేదలకు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని ప్రకటించిందని ఉన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో అద్దె ఇంట్లో తలదాచుకుంటున్న అర్హులైన పేదలందరూ అప్లికేషన్లు ఇప్పటికే ఇచ్చారని, సర్వే నిర్వహించి రెండు స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పెదగంట్యాడ : పెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు సీపీఐ వినతిపత్రం అందజేశారు. ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కొనిరెడ్డి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు నిచ్చిందని, రాష్ట్ర సమితి పిలుపులో బాగంగా పెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వాలు మారినా పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని విమర్శించారు. ఇంటి స్థలాలు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి స్థలం కేటాయించాలని, ఇళ్లను నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. తక్షణమే కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేసారు. సిపిఐ నాయకులు కె.అచ్యుత రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి. ఆనంద్, పి. దుర్గారావు, కె.పోతన్న, యెల్లేటి శ్రీనివాస్, పల్లే టి పోలయ్య, పిల్లా పద్మ, ఈశ్వర్ రావు, శివ, టిడ్ కో గృహ లబ్ధిదారుల అప్పలరాజు, రమణి పాల్గొన్నారు.

నేడు మధురవాడలో విద్యుత్ వుండని ప్రాంతాలు

విశాలాంధ్ర-మధురవాడ : తేదీ 20.05.2025 మంగళవారం ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు బక్కన్నపాలెం ఇండోర్ సబ్ స్టేషన్ నందు గల 11కేవి శంభువానిపాలెం ఫీడర్ పై మరమ్మత్తుల నిమిత్తము ఈ క్రింది ప్రాంతాలకు విద్యుత్ నిలువుదల చేయడం జరుగుతుందని విద్యుత్ జోన్. 111ఇ. ఇ. పోలాకి శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

విద్యుత్ వుండని ప్రాంతాలు : బక్కన్నపాలెం, ఎన్టీఆర్. కాలనీ, లచ్చిరాజు లేఅవుట్,రైల్వే లేఅవుట్, పోలీస్ బెటాలియన్ (సీఆర్. పి) మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదు కావున వినియోగదారులు గమన తమకు సహకరించవలసినదిగా ఆయన తన ప్రకటనలోకోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మహానాడు గొప్ప వేదిక

జిల్లా టిడిపి అధ్యక్షుడు గండి బాబ్జి

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మహానాడు గొప్ప వేదిక అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఉత్తర నియోజకవర్గం మహానాదుని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి స్వర్గీయ ఎన్టీ రామారావు నిర్వహించిన మహానాడు ను నేటి వరకు కూడా రెండేళ్లకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం మే నెల 27, 28, 29 తేదీలలో నిర్వహించే మహానాడుకి ముందు శాసనసభ నియోజకవర్గాల వారీగా పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఆయా నియోజకవర్గాలలో నిర్వహించి కార్యకర్తల ద్వారా సమస్యలను తెలుసుకొని తీర్మానం చేసి పార్టీ అధిష్టానానికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, కార్యదర్శి లోడగల కృష్ణ, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాలమరశెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వెల్లంకి భరత్, జిల్లా నాయకులు పైలా ముత్యాల నాయుడు, గొంప సత్యనారాయణ, బొడ్డేటి మోహన్, రాజమండ్రి నారాయణ, ఈతలపాక సుజాత, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సింహాద్రినాథుని దర్శించుకున్న అన్నవరం దేవస్థానం ఈఓ

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సుబ్బారావు దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయకార్య నిర్వహణ అధికారి నక్కాన ఆనంద్ కుమార్ పి ఆర్ ఓ నాయుడు సాదర స్వాగతం పలికి ముందుగా కప్పస్తం మాలింగనము తదుపరి స్వామివారి దర్శనం అనంతరం వేదపండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి డిఈఓ రాధా స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

పెందుర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ నిరసన

విశాలాంధ్ర-పెందుర్తి : ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ముఖ్యంగా పేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు సమితి సభ్యులు వై రాంబాబు తదితరులు డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెందుర్తి ఏరియా సమితి నాయకులు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఉదయం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తాసిల్దార్ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు రాంబాబు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ఘోరంగా విఫలమైందని ముఖ్యంగా పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించకుండా మోసం చేసిందని విమర్శించారు ఎన్నికల్లో కూటమి నాయకులు తాము అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే ఇళ్ల నిర్మాణాలకు నాలుగు లక్షల ఆర్థిక సాయం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదని సిపిఐ నాయకులు ఆక్షేపించారు ప్రభుత్వం వెంటనే స్పందించి పేదలను గుర్తించి పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఐ పెందుర్తి బర్ధన్ నగర్ కార్యదర్శులు ఎన్ అసిరి నాయుడు రాము రమణ రజిని అరుణ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

1100కి కాల్ చేసి అర్జీ స్థితి తెలుసుకోవచ్చు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి 225 విజ్ఞప్తులు

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి వినతులు స్వీకరించారు.

అధికారులతో సమీక్ష సమావేశం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో స్వయంగా అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాలో గ్రామ సభలలో దరఖాస్తుదారులు సమర్పించిన అర్జీలు మరల రీ-ఓపెన్ కావడం పట్ల అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు మండల కార్యాలయాలలో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంతో పాటుగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీలకు సంబంధించిన స్థితి, దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

వచ్చే సోమవారం పిజిఆర్ఎస్ సందర్భంగా అధికారుల సమక్షంలోనే అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడనున్న జిల్లా కలెక్టర్ : పిజిఆర్ఎస్ సందర్భంగా అధికారుల సమక్షంలోనే అర్జీదారులతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడతానని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీ పరిష్కారానికై అధికారులు స్వయంగా ఫోన్ చేసి తీసుకున్న చర్యల గురించి అర్జీదారులతో చర్చిస్తానని అన్నారు. అధికారులు అర్జీదారుని అర్జీ పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 225 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 91 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 18, జీవీఎంసీ సంబంధించి 51 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 65 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి నైపుణ్యాల పెంపుదలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-మల్కాపురం : ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుండే వివిధ రకాల నైపుణ్యాలను నేర్చుకోవడం పై దృష్టి పెట్టాలని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో సోమవారం ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ - భావ ప్రకటన నైపుణ్యాలను, వృత్తి విద్య నైపుణ్యాలను, యాజమాన్య నైపుణ్యాలను, నాయకత్వ నైపుణ్యాలను బాలలు అభ్యసించాలని అన్నారు. నైపుణ్యాల వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. అనంతరం వ్యర్థ పదార్థాలతో కళాకృతులను తయారు చేయడం లో శిక్షణ ఇచ్చారు. జాతీయ సేవా పథకం వాలంటీర్ సునీత ఆంగ్ల భాష వ్యాకరణంపై శిక్షణ ఇచ్చారు. వ్యాకరణాన్ని నేర్చుకోవడం వల్ల వాక్య నిర్మాణం అర్థవంతంగా చేయగలమని, సంభాషణ చాతుర్యం పెరుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.వి.ఎస్. భాగ్యలక్ష్మి, గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్, గ్రంథాలయ పాఠకులు, పెద్ద సంఖ్యలో బాలలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, ఇతర ప్రక్రియలు మొదలు పెట్టామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వేడుకల నిర్వహణపై రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఇప్పటికే ప్రాథమికంగా అందరి అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించామని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో 2.50 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, శిక్షకుల ద్వారా శిక్షణలు ప్రారంభించామని చెప్పారు. దీనిలో భాగంగా మాసోత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రచించి నట్లు వెల్లడించారు. ఈ నెల 21న విశాఖ బీచ్ రోడ్లో 500 మందితో ప్రాథమిక వేడుకలను ప్రారంభించి ఈకార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఆ రోజు నుంచి మండల, గ్రామ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. జూన్ 21న ప్రధాన కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విధివిధానాలు ఖరారు అయిన వెంటనే పూర్తిస్థాయి చర్యలు చేపడతామని సీఎస్ కు వివరించారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి అక్కడ నుంచి విజయనగరం జిల్లా మీదుగా శ్రీకాకుళం వరకు సుమారు 5లక్షల మందిని భాగస్వామ్యం చేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుకు, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌గా 64 వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి ని ప్రకటించిన నేపథ్యంలో 43 వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే వంశీ ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నలుగురితో కూడిన సభ్యులను డిప్యూటీ మేయర్‌గా పరిశీలినలో తీసుకొని, వారిలో ఫైనల్‌గా ఇద్దరిలో ఒకరిని అధిష్టానం షీల్డ్ కవర్‌లో పంపించారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తూ, పార్టీ నిర్ణయం శిరోధార్యంగా, పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి కి 43 వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి ఉషశ్రీ శుభాకాంక్షలు తెలిపారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034.
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎకౌంట్ నెం. 11203107690 1. శ్రీనివాసరావు కోట్ని 2. కోట్ని మంగలక్ష్మి	01 మే-2025	06-మే-2025	03-మే-2025 నాటికి రూ.4,09,204.45/- (నాలుగు లక్షల తొమ్మిదివేల రెండువందల నాలుగు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: విశాఖపట్నం జిల్లా, మార్టూరు ఎస్ఆర్ఓ, అనకాపల్లి మండలం, మార్టూరు గ్రామం యొక్క ఆర్.ఎస్.నం. 101/1 లో, డోర్ నెం. 4-29 వద్ద ఉన్న 108.9 చదరపు గజాల విస్తీర్ణపు ఖాళీ స్థలం మరియు ఆర్‌సిసి భవనం యొక్క ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: వేదుల శ్రీనివాసుల స్లాబ్ హౌస్. పడమర: కోటిని సముద్రాలు, కోటిని అప్పారావు ఆస్తి. ఉత్తరం: సి.సిరోడ్, దక్షిణం: పప్పు తాతబాబు యొక్క ఖాళీ స్థలం.			
2	లోన్ ఎకౌంట్ నెం. MHFLPURVIZ00000501699 3 1. కట్టమూరి వెంకటేష్ 2. కట్టమూరి లక్ష్మి	01 మే-2025	06-మే-2025	03-మే-2025 నాటికి రూ.30,38,403.59/- (ముప్పై లక్షల ముప్పై ఎనిమిదివేల నాలుగు వందల మూడు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: విజయనగరం జిల్లా, విజయనగరం ఎస్ఆర్ఓ, విజయనగరం పట్టణం మరియు మున్సిపాలిటీ పరిధులు, శ్రీ సత్యనారాయణ కాలనీ బిట్-1, డోర్ నం.8-18/1-1, సర్వే నం.60/2ఎ భాగం, ప్లాట్ నం.3 మొత్తం మరియు ప్లాట్ నం.4 పశ్చిమ భాగం వద్ద "ఆర్ఆర్ టవర్స్" పేరుతో గల నివాసిత అపార్ట్‌మెంట్ నందు1050 ఎస్ఎఫ్‌టి నిర్మిత ప్రదేశం (ఉమ్మడి ప్రదేశం మరియు బాల్కనీలు మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 ఎస్ఎఫ్‌టి కారు పార్కింగ్ సహా)తో నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నం.503తో పాటు 851 చదరపు గజాల విస్తీర్ణంలో 30.81 చదరపు గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమి కలిగిన ఆస్తి మొత్తంగా. సరిహద్దుల షెడ్యూలు: అంశం నెం.1: స్థలం హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 4 తూర్పు భాగం. దక్షిణం: ప్లాట్ నం. 10 మరియు 11. పడమర: ప్లాట్ నం.1 మరియు 2. ఉత్తరం: రాస్తా కమ్ రోడ్డు. అంశం నెం.2: ఆర్.ఆర్. టవర్స్ 4వ అంతస్తు ఫ్లాట్ నెం.503 హద్దులు: తూర్పు: కారిడార్ మరియు లిఫ్ట్, దక్షిణం: ఫ్లాట్ నం.502. పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: విశాఖపట్నం, తేదీ: 20 మే, 2025 — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

చిన్నారులకు పౌష్టికాహారం అందజేత

విశాలాంధ్ర-మల్కాపురం : మైక్ టైషన్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు సమ్మర్ కేంప్‌లో భాగంగా 60వ వార్డు గుల్లలపాలెం క్రీడామైదానం శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సోమవారం 61 వ వార్డు టీడీపీ వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్ పౌష్టిక ఆహారం అందజేశారు సుమారుగా 70మంది చిన్నారులకు అందించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి భోగవిల్లి ఆనంద్, భాక్సింగ్ క్లబ్ కమిటీ అధ్యక్షులు మజ్జి రమేష్, గౌరవఅధ్యక్షులు ప్రసాద్ పాత్రుడు, ఆర్మీ, సెక్రెటరీ షైక్ ఆలీ, రైల్వే, కోచ్ కటారి సునీల్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర-తగరపువలస : సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలోస్వాతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి జరిపారు. భీమిలి జోన్ పరిధిలో మార్కెట్ బైపాస్ రోడ్డు ఆటో స్టాండ్ బాలాజీ నగర్ యత్తపేటలో కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సభలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్ అప్పలనాయుడు రవ నర్సింగరావు వంపాన సూర్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిస్వార్థ సేవా భావాన్ని వివరించారు భారత పార్లమెంట్లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటికీ ఆయన జీవితం నిరాడంబరంగా సాగిందని పార్లమెంట్ కి సైకిల్ మీద వెళుతూ ప్రజలకి అందుబాటులో ఉండేవారని తమ సొంత భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన మహనీయుడని దివిసీమ ఉప్పెన సమయంలో తన ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ధన్యజీవని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవిత చరిత్ర నేటి యువతీకి ఆదర్శప్రాయంగా ఉండాలని వారన్నారు. ఈ సభల్లో రీస్ నర్సింగ్ రావు రేసు చెన్నారావు కొత్తయ్య రెడ్డి నేలత రాము పల్ల పెంటరాజు పల్లా పోతురాజు రీస్ చిన్న తల్లి పోలమ్మ ఉనం లక్ష్మి ముతా ఆటో కార్మికులు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

నత్త నడకన సాగుతున్న ప్రసాద్ స్కీమ్ పనులు

విశాలాంధ్ర-సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ప్రసిద్ధ ఆలయాల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు ఉద్దేశించిన 'ప్రసాద్' పథకం పనులు రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారయ్యాయి. సింహాచలంలో వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గడువు ముగిసినా ఆ పనులు పూర్తి చేయలేదు. ఇక్కడ ఇంజినీర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీరి నిర్లక్ష్యం వల్లే ఇటీవల గోడ కూలి భక్తులు ప్రాణాలు కోల్పోయిన సంగతి పాఠకులకు విదితమే. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో దేవస్థానం అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో 'ప్రసాద్' కింద టెండర్లు పిలిచి, గుత్తేదారు సంస్థకు పనులు అప్పగించారు. అంచనా విలువ కంటే 4% ఎక్కువ కు టెండర్ దక్కించుకున్న సంస్థ ఒప్పందం ప్రకారం 2024 డిసెంబరు నెలాఖరుకు పనులు పూర్తి చేయాలి. కానీ, గడువు ముగిసి 4 నెలలైనా ఇప్పటికీ 60 శాతానికి మించి పనులు చేయలేదు. ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. వీటిని పర్యవేక్షించే ఇంజినీర్లు కరువయ్యారు. కొండ పై నృసింహ మండపం మధ్యలో యాంపి థియేటర్, అన్నదానం భవనం పక్కన కోల్డ్ స్టోరేజ్ కాంప్లెక్స్, గజపతి సత్రం వెనుక మల్టీలెవల్ కాంప్లెక్స్‌తో పాటు ఇంకా అనేక మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. కాని ఇందులో సింహగిరి పైన వాణిజ్య సముదాయం మాత్రమే పూర్తి కావచ్చింది. మిగిలిన క్యూ కాంప్లెక్స్ పనులు కొంత మేరకు నిర్మాణాలు జరిగాయి. మిగతావన్నీ సగం సగం పనులే జరగడంతో ఇంకా ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి మరికొంత సమయం పట్టే అవ కాశం ఉంది. వాస్తవంగా 2023 డిసెంబర్ లో ఆయా ప్రాజెక్టుల కోసం సింహాచలం దేవస్థానం అధికారికంగా స్థలాలు అప్పగించింది. అలాగే 2024 డిసెంబర్ కు ఈ పనులు పూర్తి చేయాలి. కానీ జాప్యం నెలకొనడంతో మరో మూడు నెలల సమయం ఇవ్వడం జరిగింది. కాని ఇప్పటి వరకు ఆయా పనులు పూర్తి కాలేదు. సమీక్షించాల్సిన పర్యాటకాభివృద్ధి సంస్థ అంతగా దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. సంస్థకు ప్రత్యేకంగా ఇంజినీరింగ్ విభాగం ఉన్నా.. సింహాద్రి నాథుని దేవస్థానంలో జరుగుతున్న పనులు ఆ అధికారులకు తెలియ లేదంటే నిర్లక్ష్యం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు గోడ నిర్మాణ విషయం పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ నుంచి ఈడీ, సీఈ, ఎస్ఈ వరకూ సమాచారం లేదంటే ఆ పనులపై ఉన్నతస్థాయి పర్యవేక్షణ ఏపాటిదో తెలుస్తోంది.

ఆడబిడ్డ నిధి అమలుకు మంగళం

అక్కచెల్లెమ్మలను మోసగించడం చంద్రబాబుకు అలవాటే

శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ఎన్నికల సందర్భంగా కూటమి పార్టీలు ఇచ్చిన 'ఆడబిడ్డ నిధి' హామీకి మంగళం పాడుతున్నాయని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఓ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధిని పీ4లో పెట్టాను అనడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. పీ4కి, ఆడబిడ్డ నిధికి సంబంధం ఏమిటీ? ఏడాదికి రూ.18000 ఇస్తామన్నామని హామీ ఇచ్చారు కదా.. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావోస్తోందని, రాష్ట్రంలోని దాదాపు అర్హులైన కోటి మందికి పైగా మహిళలకు ఎప్పుడు ఆడబిడ్డ నిధిని ఇస్తారని నిలదీశారు. బీజేపీ, జనసేనలు కూడా చంద్రబాబు మాటలను సమర్థిస్తున్నారా? ఆడబిడ్డ నిధిని ఎప్పుడు ఇస్తారో ప్రకటించాలని ప్రతిపక్షంగా వైయస్ఆర్‌సీపీ తరుపున డిమాండ్ చేస్తున్నానన్నారు.

ఆశ చూపి వంచించడం చంద్రబాబు నైజం : ఎన్నికలకు ముందు చంద్రబాబు, కూటమి పార్టీల నేతలు సూపర్ సిక్స్ హామీలు అంటూ ప్రజలను ఓట్లు అడిగారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ముందుగా మోసపోయేది మహిళలేనన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి, మాయమాటలతో ఓట్లు దండుకోవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో డ్వాక్రా రుణమాఫీ అంటూ మహిళలను ఇలాగే మోసం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీల అమలుపై మాట్లాడటం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు 15న ప్రకటిస్తామని లీకులు వదులుతున్నారు. తల్లికివందనంను గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టేశారు. ఈ ఏడాది స్కూల్స్ తెరిచిన తరువాత ఇస్తామంటూ చెబుతున్నారే తప్ప, అది కార్యరూపంలోకి వస్తుందా అనేది అనుమానంగా ఉందన్నారు. హామీలను ఎగ్గొట్టే చర్యలను ప్రతిపక్షంగా చూస్తూ ఊరుకోం. అక్కచెల్లెమ్మలకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్సీపీ వారికి అండగా నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.

జీవీఎంసీలో కూటమి పార్టీల్లో లుకలుకలు : విశాఖపట్నం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక సాక్షిగా కూటమి పార్టీల మధ్య ఉన్న లుకలుకలు బయటపడ్డాయన్నారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక కోరం లేకపోవడం వల్ల వాయిదా పడింది. కూటమి పార్టీలకు చెందిన కార్పొరేటర్ల మధ్య తేడాలు ఉండటం వల్ల కోరంకు సరిపడే కార్పొరేటర్లు ఈ ఎన్నికకు హాజరుకాలేదని తెలుస్తోందన్నారు. కూటమి పార్టీలకు అధికారం, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే ముఖ్యమని కూటమి పార్టీలపై ధ్వజమెత్తారు. తమకు మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వస్తే, దానిని అడ్డం పెట్టుకుని దోచుకోవాలనేదే వారి ఉద్దేశమని విమర్శించారు. రాష్ట్రంలో ఏడాది కాలంగా అస్తవ్యస్త పాలన సాగుతోందన్నారు. అన్నిచోట్లా సంఖ్యాబలం లేకపోయినా అధికార దుర్వినియోగంతో, పోలీసులను అడ్డం పెట్టుకుని, దౌర్జన్యాలతో పదవులను దక్కించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను కూడా పోలీసులు పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంపాలు చేస్తున్నారన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఆనాడు ప్రధాని మోడీ సమక్షంలోనే వైయస్ జగన్ చాలా స్పష్టంగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారని గుర్తు చేశారు. ఇటీవల ప్రధాని రాష్ట్రానికి వచ్చిన సందర్భంలో కూటమి ప్రభుత్వం మాత్రం ఎందుకు ప్రధానిని స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ప్రశ్నించలేదని ప్రశ్నించారు.

ఆన్లైన్ స్టోర్‌ను 'సర్వ్'గా రీబ్రాండ్ చేసిన అమెజాన్ ఫ్యాషన్

విశాలాంధ్ర-విశాఖపట్నం : అమెజాన్ ఫ్యాషన్ ఇంతకు ముందు నెక్స్ట్ జెన్ స్టోర్ అనే పేరు కలిగిన తన ప్రత్యేకమైన ఆన్లైన్ స్టోర్ ను ఇప్పుడు 'సర్వ్ ', డిషింగ్ ఔట్ స్టైల్ అనే పేరుతో మళ్ళీ ప్రారంభించి జెన్ జెడ్ కి పట్ల తన నిబద్ధతను రెండింతలు చేసింది. 'సర్వ్' అనగా "తమను తాము ఆత్మవిశ్వాసంతో, స్టైల్గా, ఆకట్టుకునేట్లు లేదా ఆకర్షణీయంగా ఉండేట్లు భావించే విధంగా తమను తాము ప్రెజెంట్ చేసుకోవటం"అని అమెజాన్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈ ప్రత్యేకమైన స్టోర్ ఆత్మవిశ్వాసం కలిగిన, ఫ్యాషన్లు, సౌందర్యం, ఇంకా మరిన్నింటిలోనూ తమను తాము అభివ్యక్తీకరించుకోవటంలో ప్రత్యేకంగా కనిపించగలిగిన, స్ఫూర్తిని తనలో ఇముడ్చుకుంటుందన్నారు. ఒక ఆన్లైన్ స్టోర్‌గా మాత్రమే కాక, ఆన్-ట్రెండ్ స్టైల్స్‌ను అందించే ఒక డెస్టినేషన్ ఎప్పటికప్పుడూ తాజాదనాన్ని సముపార్జించుకుంటూనే, వ్యక్తిగత అభివ్యక్తీకరణను సశక్తీకరించేందుకు ఉపకరిస్తూ, ఈ ఆవిర్భావానికి అమెజాన్ సర్వ్ ప్రతిస్పందిస్తుందన్నారు. జెన్ జెడ్ కస్టమర్ల సంఖ్యలో 3 రెట్లు, చండీగఢ్, కొచ్చీ, పట్నా, నాగ్పూర్, జైపూర్ సూరత్ వంటి 2వ మరియు 3వ శ్రేణి పట్టణాల్లో 4 రెట్లు పెరుగుదన ఈ ఆన్లైన్ స్టోర్లో కనిపించిందని చెప్పారు.

2025లో యుకె సంపన్నుల జాబితాలో హిందూజా కుటుంబం

విశాలాంధ్ర-విశాఖపట్నం : శతాబ్దంకు పైగా చరిత్ర కలిగిన బహుళజాతి సంస్థ , హిందూజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ హిందూజా నేతృత్వంలోని హిందూజా కుటుంబం, వరుసగా నాలుగో సంవత్సరం 35.3 బిలియన్ల సంపాదనతో సండే టైమ్స్ సంపన్నుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో నివసిస్తున్న సంపన్న వ్యక్తులు , కుటుంబాల యొక్క ఖచ్చితమైన వార్షిక ర్యాంకింగ్, సండే టైమ్స్ సంపన్నుల జాబితా. చైర్మన్ జి.పి. హిందూజా నేతృత్వంలోని హిందుజా గ్రూప్ , మొబిలిటీ, డిజిటల్ టెక్నాలజీ, బ్యాంకింగ్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్ మరియు స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ మరియు హెల్త్‌కేర్ వంటి అనేక రంగాలలో పెట్టుబడులతో 38 దేశాలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. గత సంవత్సరంలో, హిందూజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంపై దృష్టి సారించింది, ఇందులో వాహన ఛార్జింగ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు సైతం ఉన్నాయి. ది సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2025లో కనిపించిన ఇతర గౌరవనీయమైన వ్యక్తులలో భారత సంతతి లక్ష్మీ మిట్టల్ మరియు కుటుంబం 15.444 బిలియన్ల నికర విలువ తో ఉన్నారు.

పెరుగుతున్న పేగు సంబంధిత వ్యాధులు

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే తరచుగా కనిపించే ప్రేగు సంబంధిత వ్యాధులు ఇటీవల కాలంలో భారత దేశంలో గణనయమైన సంఖ్యలో పెరుగుతున్నట్టు లయన్స్ క్యాన్సర్, జనరల్ ఆసుపత్రి ఆచార్య వి.ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రేగు వాపు సంబంధ వ్యాధులు ప్రమాదకరం అన్నారు. ప్రేగు వాపు సంబంధ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 19 మే రోజున "ప్రపంచ ప్రేగు వాపు వ్యాధుల దినం" లేదా "వరల్డ్ ఇన్ఫ్లమేటరీ బొవెల్ డిసీజ్ డే" పాటించడం ఆనవాయితీగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా "ప్రేగు వాపు సంబంధ వ్యాధులు" లేదా "ఇన్ఫ్లమేటరీ బొవెల్ డిసీజెస్" క్రమంగా పెరగడం గమనించవచ్చునని, ముఖ్యమైన ప్రేగు వాపు వ్యాధుల్లో "అల్సరేటివ్ కొలిటిస్", "క్రోన్స్ వ్యాధి"లు వస్తాయి. ఈ పేగు సంబంధ వ్యాధులకు దీర్ఘకాలిక చికిత్సల అవసరం అవుతాయన్నారు. పాశ్చాత్య దేశాల్లో ఆహారపు అలవాట్ల కారణంగా అధికంగా నమోదవుతున్న పేగు వాపు వ్యాధులు నేడు మన దేశంలో కూడా క్రమంగా విస్తరించడం గమనించవచ్చునని, వయో పరిమితులు లేని ఈ వ్యాధులను నిర్లక్ష్యం చేసినా, రోగ నిర్ధారణ ఆలస్యం అయినా ప్రమాదకరంగా మారుతుందన్నారు. ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేసుకోవడం ఒక ఉత్తమమైన మార్గం అని, సాధారణంగా కొవ్వులు, చక్కెరలు, రిఫైన్డ్ పిండి పదార్థాలు, తీపి శీతలపానీయాలు, జంతు సంబంధ ఆహారాలు, ఆల్కహాల్ సేవనం, నిల్వ ఉంచడానికి లేదా రంగులు రావడానికి ఆహార పదార్థాల్లో కలిపే రసాయాలు అతిగా వాడడం, అధిక కారం ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ప్రేగు వాపు వ్యాధులు పెరుగుతాయన్నారు. తాజా పండ్లు, మొలకలు, కూరగాయలు, పీచు పదార్థాలు, అధికంగా నీరు తాగడం, కలిగిన ఆహార పదార్థాలు ఆరోగ్య ప్రదాయినీలుగా నిలుస్తాయని, పేగు వాపు వ్యాధుల లక్షణాల్లో ప్రేగుల్లో అల్సర్లు లేదా పుండ్లు ఏర్పడడం, మలంలో రక్తం పడడం, బరువు తగ్గడం, కడుపు నొప్పి, దీర్ఘకాలం పాటు విరోచనాలు కావడం, అలసట, ప్రేగు గోడల కణజాలం వాపు కనిపించడంతో లాంటివి కనిపిస్తాయని చెప్పారు. ప్రేగు వాపు వ్యాధుల కట్టడికి ఆహార నియమాలను పాటిస్తూ, దురలవాట్లకు దూరంగా ఉండాలని, ఏమైనా లక్షణాలు కనిపిస్తే సకాలంలో వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.